

వ్యావహారిక భాషోద్యమానికి
మూలపురుషుడు.
- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం
అక్షరమే ఆయుధం

www. Janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 సంచిక : 46 ఎడిటర్ : నరేష్ సాకే ఈ - వారసంచిక ( 13-06-2021 ) పేజీలు : 4

/ janaswaramNEWS / 9642067900


## ప్రజలు కష్టాల్లో ఉంటే చెత్త పన్ను పేరుతో పీడిస్తారా ?

### - శ్రీ నాదెండ్ల మనోహర్



న్యూస్ ( జనస్వరం ) : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కరోనాతో తీవ్ర భయాందోళనలతో ఆర్థికంగా పలు కష్టాలుపడుతూ ఉన్నారు. వారిలో ధైర్యాన్ని నింపి, బతుకు బండి గాడినపడేలా చేయాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించింది. పైగా ప్రజల నుంచి కొత్త కొత్త పన్నులు ఎలా వసూలు చేయాలి, ఉన్న పన్నులను ఎలా పెంచాలి అనే విషయంమీదేదృష్టిపెట్టింది.మున్సిపాలిటీల్లోచెత్త పన్ను పేరుతో ప్రజలను పీడించే కార్యక్రమానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధపడటాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజల ఈతిబాధలను తీర్చాలనే కనీస ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. కాబట్టే ప్రతి ఇంటి నుంచి నెలకు రూ.90 నుంచి రూ.200 వరకూ వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. చిరు వ్యాపారుల నుంచి, తోపుడు బళ్ళ ద్వారా జీవనం పొందేవారి నుంచి కూడా ముక్కు పిండి వసూలు చేయబోతున్నారు. సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు ఇస్తున్నాం అని చెబుతున్న అధికార పక్షం వాళ్ళు ఈ చెత్త వ్యవహారంపై ఏం సమాధానం చెబుతారు? ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకోవడమే ఇది. కరోనాతో ప్రజలు ఉపాధికి, వ్యాపారాలకు దూరమై ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో తగిన ఉపశమన చర్యలు తీసుకోవాలి తప్ప చెత్త మీద పన్ను వేస్తున్నాం ప్రతి నెలా కట్టాలి అనడం బాధాకరం. పాలకులు మానవత్వంతో ఆలోచన చేయడం లేదని అర్థం అవుతోంది. రాబోయే రోజుల్లో ఇంకెన్ని పన్నులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు భరించాల్సి వస్తుందో? మున్సిపాలిటీల్లో అయినా, గ్రామాల్లో అయినా పారిశుధ్య నిర్వహణ ప్రభుత్వ బాధ్యత. ( మిగతా 3 లో )

## సొంత ఖర్చులతో రహదారిని బాగుపరిచిన అవనిగడ్డ జనసైనికులు



కృష్ణా ( జనస్వరం ) : అవనిగడ్డ నియోజకవర్గం, చల్లపల్లి మండలంలో చల్లపల్లి- అవనిగడ్డ రహదారి బస్ స్టాండ్ సమీపంలో రోడ్డు మీద గుంతలు పడి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో జనసేన పార్టీ కార్యకర్తలు తమ సొంత ఖర్చుతో గుంతలు పడిన రోడ్డుని బాగుచేయించారు. జనసేన పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని స్థానికులు అభినందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేయాల్సిన పనులు సామాన్య జనసైనికులు చేయడం దురదృష్టకరం అన్నారు. పలుమార్లు అధికారాలకు వినతులు అందించినా ఫలితం లేకపోయింది. అందుకే జనసైనికులే ముందుకు వచ్చి తమ స్వంత డబ్బులతో రహదారికి మరమ్మత్తులు చేయడం జరిగింది. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని రహదారులను వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు కలపాల ప్రసాద్, ముత్యాల ప్రసాద్, బొందలపాటి వీరబాబు, సాయికృష్ణ, గణేష్, వెంకన్న, దొరబాబు వంశీ, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు పాతంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యంలో కరోనా కిట్లు పంపిణీ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గంలో ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మపేట, K.గోపాలపురం, సింగరం పాలెం, రామయ్యపాలెం గండేపల్లి, మురారి, NT రాజాపురం, బొర్రంపాలెం, తాళ్లూరు, Z రాగంపేట మరియు నీలాద్రిరావుపేట గ్రామాలలో కరోనా బాధితులకు సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి వైద్యపరికరాలు అందజేసారు. ఇప్పటివరకు 58 గ్రామాలలో 510 మంది ఏఎన్ఎంలకు, ఆశ కార్యకర్తలకు, ప్రభుత్వ హాస్పటల్ లో సేవలందిస్తున్న వైద్య సిబ్బందికి పల్స్ఆక్సిమీటర్లు, థర్మల్ స్కానర్లు, ఫేస్ షీల్డ్, శానిటైజర్, సర్జికల్ గ్లౌజులు, మాస్కులు, PPE కిట్లు, హెయిర్ క్యాప్ లు జనసైనికుల చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ కరోనా విపత్కర సమయంలో ఎన్ఆర్ఐ జనసైనికుల సహాయంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కరోనా కిట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ఉపాధి కోల్పోయిన 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన జనసేన నాయకులు



అనంతపురం ( జనస్వరం ) : జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో, హిందూపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ గారి ఆదేశాల మేరకు హిందూపురం పట్టణ జనసేన నాయకుడు P. చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన 50 మంది కుటుంబాలకు హిందూపురం జనసేనపార్టీ కార్యాలయంలో నిత్యావసర సరుకులుపంపిణీచేయడంజరిగింది.ముందుముందు మరింత ఎక్కువ మందికి ఈ సహాయం అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు MM మంజునాథ్, నిమ్మకాయల రాము, కొల్లకుంట శేఖర్, బొంచేరువు భాస్కర్, లోకేష్, లింగరాజు, హనుమంతు, వెంకటేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాడలో జనసేనపార్టీ టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ పర్యటన




శ్రీకాకుళం ( జనస్వరం ) : నందిగామ మండలం, దేవడా గ్రామంలో టెక్కలి జనసేనపార్టీ ఇంచార్జీ కణితి కిరణ్ కుమార్ గారు పర్యటించారు. ఈ పర్యటనలో దేవాడ ప్రజల ముఖ్య సమస్యలైన డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలను కిరణ్ తెలుసుకొని వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని చెప్పారు. గతంలో కూడా అధికారులకు పలుమార్లు అధికారులకు వినతులు ఇచ్చినా పట్టించుకోలేదని అన్నారు. ఈ పర్యటనలో సైలడా జనసేన పార్టీ M.P.T.C అభ్యర్థి తాడేల చిరంజీవి, టెక్కలి జనసేన నాయకులు ముడిధన పూర్ణ చంద్రరావు, నందిగామ మండల జనసేన నాయకులు పళ్ల బాలకృష్ణ, ఈశ్వరరావు, సింహాచలం, దేవడా యూత్ ఉన్నారు.

## పాలకొండలో తల్లితండ్రి మరణించిన అనాధ పిల్లలకు ఆర్థిక సాయం అందించిన జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు



శ్రీకాకుళం ( జనస్వరం ) : పాలకొండ నియోజకవర్గంలో ఇటీవల మరణించిన తండ్రి రౌతు లక్ష్మినాయుడు శ్వాసకోశ సంబంధమైన వ్యాధి తో మరణించి వారం రోజుల గడవక ముందే తల్లి లక్ష్మి మరణం పొందారు. ఆ చిన్నారుల జీవితం లో తీరుకోలేని లోటుగా తమ తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు తనదైన సేవా దృక్పదంతో ఆ చిన్నారులకు మనోధైర్యం ఇస్తూ మీకు ఎలాంటి కష్టం వచ్చినా నేను మీ వెన్నంటే ఉంటానన్ని భరోసా ఇస్తూ ఓ 50 కేజీలా బియ్యం, నెలకు సరిపడా సరుకులు, 4000 రూపాయిలు ఇస్తూ ఆ చిన్నారులకు ధైర్యం చెప్పారు. ఎలాంటి కష్టంలోనైనా మేమున్నాం అంటూ సేవ చేసే పనిలో ఎంతటి కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటాం అంటూ మీకు భరోసా ఇస్తూ మీవెంటే ఉంటాను అని తెలిపిన జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయానుసారం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇకముందు కూడా ఇంకా ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తామని జనసేన పార్టీ నాయకులు శ్రీ గర్భాన సత్తిబాబు గారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే చెత్త పన్ను పేరుతో పీడిస్తారా?

( మొదటి పేజీ తరువాయి )

ఆ బాధ్యత నుంచి తప్పుకొనేందుకే ఇలాంటి పన్నులు విధిస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఈ రెండేళ్ల పాలనలో ఏ నగరంలో అయినా, ఏ పట్టణంలో అయినా ఒక్క డంపింగ్ యార్డులోనైనా ఆధునిక విధానాలతో చెత్తను డిస్పోజ్ చేసిందా? పర్యావరణహితమైన విధానాలతో చెత్త నుంచి సంపద సృష్టించే పనులు చేపట్టిందా? ఇలాంటి ఆలోచనలు వదిలి చెత్తపై పన్ను వేస్తామనడం చెత్త నిర్ణయమే అవుతుంది. గతంలో చెత్తను ఎరువుగా మార్చేందుకు కేంద్రాలు నిర్మించారు. ఆ ఎరువును అమ్మడం ద్వారా రాబడి వస్తుందని చెప్పారు. అసలు ఆ కేంద్రాల నిర్వహణ ఎలా ఉంది? దానిపై రాబడి వస్తుందా? ఇప్పుడెందుకు పన్నులు వసూలు చేస్తున్నారు అనే విషయాలపై ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. చెత్త పన్ను వసూలు కోసం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు తీర్మానాలు చేసుకొని ప్రజల నుంచి వసూలుకు సిద్ధమయ్యాయి. పారదర్శకత లేకుండా పన్నులు వసూలు చేయబోతున్నారు. తక్షణమే చెత్త పన్ను విధించాలనే అర్థరహిత ఆదేశాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

## విజయవాడ ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం తక్షణమే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలి : జగ్గయ్యపేట జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : జగ్గయ్యపేట పట్టణంలోని కొలిమిబజారుకు చెందిన ముత్యాల గిరిజమ్మ అనే మహిళకు కొన్ని రోజుల క్రితం కరోనా సోకింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు మే 12 న విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అయితే 15 వ తేదీన గిరిజమ్మ మరణించిందని మృతదేహాన్ని వైద్యులు ఆమె కుటుంబ సభ్యులకు అందించారు. వారు వెంటనే దహన సంస్కారాలు చేశారు. అయితే బుధవారం గిరిజమ్మను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసి ఇంటికి పంపారు. దీంతో ఆమె ఆటోలో ఇంటికి వచ్చేసరికి స్థానికులు హతాశులయ్యారు. చనిపోయన ఆమె ఎలా తిరిగొచ్చిందని భయభ్రాంతులకు గురయ్యారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రి సిబ్బంది తెంపరితనంపై ప్రతి ఒక్కరు పెదవి విరుస్తున్నారు. ఎవరు చనిపోయారో కూడా తెలియకుండా మృతదేహాన్ని ఎలా అప్పగించారో ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటంపై నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మరణించిన శరీరం ఎవరిది వారి కుటుంబ సభ్యులు ఎవరు వారికి ఏ విధంగా ఈ విషయాన్ని తెలియచేస్తారు ఇలా పలు ప్రశ్నలకు సమాధానం అదే విధంగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్షంపై తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు చేత దీనిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ గారికి కోరుతున్నట్లు జగ్గయ్యపేట మండల తహశీల్దార్ వారికి వినతిపత్రం అందించారు. అదే విధంగా మానవ హక్కుల సంఘం చైర్మన్ గారు అందుబాటులో లేని కారణంగా ఫోన్ ద్వారా ఆయనకు ఈ విషయాన్ని తెలియచేసాము అని ఆయన తెలిపారు. మరొక్కమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని మా అధ్యక్షులు వారు పవన్ కళ్యాణ్ గారి తరుపున నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము అని జనసేన నాయకులు ఈమని కిషోర్ అన్నారు.

## లేపాక్షి ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బందికి కరోనా కిట్లు అందించిన జనసేన నాయకులు ఆకుల ఉమేష్



అనంతపురం ( జనస్వరం ) : జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో, హిందూపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ గారి సూచనల మేరకు లేపాక్షి మండల జనసేన నాయకులు లోకేష్, బాలాజీ గౌడ్ ల ఆధ్వర్యంలో లేపాక్షి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది సౌకర్యార్థం 15 వేలు విలువగల పల్స్ ఆక్సీమీటర్లు, హాండ్ గ్లౌజ్ లు, N95 మాస్క్ లు, శానిటైజర్లు లేపాక్షి మండల జనసేనపార్టీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పకుండా మాస్కులు ధరించాలని , అవసరం అయితేనే బయటకు రావాలని, తరచూ శానిటైజర్ వాడాలని జనసేన నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు సాయి, వేణు, కౌశిక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్రంలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించిన జనసైనికులు




కర్ణాటక ( జనస్వరం ) : కర్ణాటక రాష్ట్రములో చింతామణిలో వార్డ్ నెం21 మరియు జె జె కాలనీలో 120 పేద కుటుంబాలకు రేషన్ కిట్స్ ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ కరోనా విపత్కర పరిస్థితులలో దినసరి కూలీలు ఆకలితో అలమటిస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. జనసేన నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించిన జనసేవ స్ఫూర్తితో మా సేవలు కొనసాగిస్తున్నాము అని అన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తరుపున సహాయ కార్యక్రమాలు చేస్తాము అన్నారు. రాష్ట్రము వేరైనా శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చాయని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మా కర్ణాటక జనసైనికులు నిరంతరంగా పార్టీ కోసం కష్టపడుతూ, ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తున్నామన్నారు. ఈ సేవలను మరింత విస్తరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో చింతామణి మెగా ఫ్యాన్స్ అసోసియేషన్, జనసేన నాయకులు సి. వి. నాగరాజ్, అమర్, వినయ్, శ్రీనివాస్ గౌడ్, రెడ్డి, జాలారీ శ్రీనివాస్, రెడ్డి ప్రసాద్, విజేతనరేష్. సి. విరమేష్, సురేష్ పూజారి వెంకటరవణ, శేఖర్ బాబు, కాళీ బాబు, మణికంఠ కేసర్ల్, సి.ఎం, సునీల్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అక్రమ తయారిని అరికట్టాలని అధికారులకు వినతిపత్రం అందించిన పత్తికొండ జనసేన నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా పత్తికొండ స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో సీఐ మంజుల గారిని కలిసి ఎస్ ఈ బి పరిధిలో కొనసాగుతున్న మద్యం నాటుసారా అక్రమ తయారీ అమ్మకాలు జరుగుతున్నాయి. వాటిని వెంటనే అరికట్టాలని వినతి పత్రం అందజేసిన పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు C రాజశేఖర్. పత్తికొండ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి, పత్తికొండ తుగ్గలి, మద్దికేర, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో నాటు సారా వ్యాపారం జరుగుతుంది. దీనివల్ల ప్రజలు మరియు యువత నాటుసారకు బానిసలవుతున్నారు. కావున విక్రయాలు చేసేవారిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. నియోజకవర్గంలో విచ్చలవిడిగా నాటుసారా మొదలు అవుతోందని వెంటనే అరికట్టాలని జనసేన నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు చాంద్ భాషా, ఇస్మాయిల్, నూర్ భాషా, తిమ్మప్ప, అంజి, అనిల్, నరేంద్ర, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో మృతి చెందిన అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనాతో మృతి చెందగా ఆ కుటుంబానికి గుడివాడ పట్టణ జనసేన నాయకులు RK గారు మానవత్వంతో సాంప్రదాయబద్ధంగా అన్నీ తామై కాడి మోసి అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు Rk మాట్లాడుతూ ఈ కరోనా మహమ్మారి వల్ల మానవత్వ విలువలు మంట కలిసిపోతున్నాయి. దయచేసి మానవత్వం బతికించలి అని జీవితమంటే జననం మరణం కాదని సమాజానికి దేశానికి మనము ఉపయోగపడాలని అలాగే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో ప్రజలకు దగ్గరగా ఉండి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీం, అయ్యప్ప, శ్రీరామ్, నాని, చరణ్, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పోట్లాలూ పంపిణీ



కడప ( జనస్వరం ) : రైల్వేకోడూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మర్రి రెడ్డి ప్రసాద్ పర్యవేక్షణలో విద్యాసాగర్ దాతగా పేదలకు ఆహార పోట్లాలు పంపిణీ జరిగింది. కోడూరు టౌన్లోని లక్ష్మీ ప్యారడైజ్ థియేటర్ వెనుక ఉన్న వలస కార్మికుల గుడిసెల ప్రాంగణంలో సుమారు 150 మందికి పైగా భోజనం ప్యాకెట్లను అందించడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేటప్పుడు డబుల్ మాస్కులు ధరించాలని, ఇటువంటి తరుణంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా పనిలేకుండా బయట తిరగరాదని, ఎప్పటికప్పుడు చేతులను శుభ్రపరుచుకోవాలని, ఇటువంటి సమయంలో ప్రభుత్వం ప్రకటించిన సమయాల్లోనే బయటకు జాగ్రత్తలు తీసుకొని వెళ్ళిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చవాకుల రెడ్డి మణి, నగరి పాటి మహేష్, సింగిరి రాజ్ కుమార్, వాయిల పాటి శ్రీనివాస్, నల్లంసెట్టి మురళీ, మల్లెల హరి మరియు జనసేన మైనారిటీ నాయకురాలు షేక్ హలీమా పాల్గొన్నారు.

## మరుగు దిగ్బంధంలో అవనిగడ్డ గ్రామపంచాయతీ పట్టించోకోని గ్రామ పంచాయతీ అధికారులు



కృష్ణా ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నా అన్నీ వార్డులలోని డ్రైనేజీలు నిండిపోయి అవనిగడ్డ మొత్తం మురుగు దిగ్బంధంలో ఉందని జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు గారు అన్నారు. మీరు ఎన్ని సారులు అయినా చెప్పండి మేము ఇంతే అనే తీరులో పాలకులు, అధికారులు ఉన్నారు అంటే చాలా బాధాకరం. డ్రైనేజీ వ్యవస్థ బాగుచేయించండి అని ఎన్నో అర్జీలు ఇచ్చినాము ఫలితం శూన్యం. రెండు ఏళ్ళు స్పెషల్ ఆఫీసర్స్ పరిపాలన జరిగింది అప్పుడు డ్రైనేజీలు గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు నూతన పంచాయతీ బోర్డు ఏర్పాటు అయ్యింది.వేసవికాలంలో బాగుచేయించవలచిన డ్రైనేజీలు బాగుచేయించలేదు. ఇప్పుడు వర్షకాలం వస్తుంది. వేసవికాలంలోనే ముక్కులు ముచుకుపోయే చెడువాసనతో డ్రైనేజీలు ఉన్నాయి. వర్షకాలంలో ఆ మురుగు నీరు ఎటుకదలక ప్రధాన రోడ్డులు మీదకు వచ్చే పరిస్థితి. ఒక ప్రక్క ప్రజలు కోవిడ్ -19 తో బయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో కూడా పాలకులు, అధికారులు కదలని మురుగు నీరు డ్రైనేజీలు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజలు ఆరోగ్యం గురించి పట్టించుకోరా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు అధికారులు స్పందించి ఇలాంటి కరోనా పరిస్థితిలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్నీ వార్డులో ఉన్న డ్రైనేజీలు వెల్లవేయించి, మురుగు నీరు బయటకు పోయే ఏర్పాటు చేసి బ్లీచింగ్, దోమలు మందు కొట్టించాలి అని జనసేన పార్టీ తరుపున కోరుచున్నాము అన్నారు.

## నిరుపేదలను నట్టేట ముంచనున్న నవరత్నాలు : జనసేన నాయకులు యుగంధర్ పొన్న



చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటినగరం మండలం, ఆర్కేవిబి పేట గ్రామ పంచాయతీ, ఇందిరా కాలనీ మెయిన్ రోడ్డు ప్రక్కనే ఉన్న సర్వే నెంబర్ 164/1 లో 1.42 సెంట్లు ప్రభుత్వ భూమి (కుంట /బావి) ని నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పధకంలో ఇళ్ల స్థలాలు కేటాయించారని జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ పొన్న తెలిపారు. ఇదివరకే ఇక్కడ కోనేరు ఉండేదని, ఒక రైతు ఈ స్థలం మీద కోర్టులో కేసు వేశారని తెలియజేసారు. కుంటను గుట్టగా మార్చడం ఏమిటని, పేదలకు నష్టం తప్ప మరేమి లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజకీయ నాయకులను సంతోష పెట్టవద్దని, పేద ప్రజలకు న్యాయం చేయాలనీ ఎద్దేవా చేసారు. ఒక్కప్పుడు 60 కుటుంబాలకు చెందిన పశువులకు ఇక్కడ నీళ్ల కుంటగా ఉండేదని తెలిపారు. నిరుపేదలైన వారికీ మేలు చేయాలంటే కుంటలో ఇళ్ల స్థలాలు కేటాయించడం కాదు, వారికీ ప్రభుత్వమే నివాసయోగ్యమైన ఇళ్ల స్థలం కొనుగోలు చేసి వారి జీవితంలో వెలుగును నింపాలని కోరారు. ఇలా చేయక పోతే భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉన్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా నివాస యోగ్యమైన స్థలం లోనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కుంట, బావిలో ఇవ్వకూడదని తెలియజేసారు. కాబట్టి రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి నిరుపేదలైన కుటుంబాలకు స్థలం కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు కేటాయించి, ప్రస్తుతం కేటాయించిన కుంట/బావిని రద్దు చేయాలనీ తెలియజేసారు. అనేక మార్లు దీనిని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త రాఘవ, జనసేన నాయకులు శివ, శివ కుమార్, కిషోర్, అశోక్, వినోద్ ఉన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రశ్నించిన మైలవరం జనసేన ఇంఛార్జ్ అక్కల రామమోహన్ రావు



కృష్ణా ( జనస్వరం ) : దొంగలు దోపిడీ లాగా మట్టి దోపిడీ అని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిది అక్కల రామ మోహన రావు అన్నారు. గణపవరం, వెల్లడం, వెల్లటూరు మైలవరం నియోజకవర్గంలో అనేక గ్రామల చెరువులలో అర్ధ రాత్రి మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇదంతా జరుగుతున్నా స్థానిక రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పటించుకోవడంలో వారి నిర్లక్ష్యం కనపడుతుంది. వైసీపీ నాయకులు వందలాది ట్రాక్టర్ లతో మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. mla వసంత కృష్ణ ప్రసాద్ గారు దీని పై ప్రజలుకు సమాధానం చెప్పాలి అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. మట్టి గ్రావెల్ అక్రమ తవ్వకాలు నిలుపుదల చెయ్యక పోతే వారి మీద MRO గారు తగిన చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ గారికి దీని పైన ఫిర్యాదు చేస్తాము అని జనసేన పార్టి తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై నిరసన వ్యక్తం చేసిన జనసేన ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



నెల్లూరు ( జనస్వరం ) : ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ నలిశెట్టి శ్రీధర్ జనసైనికులతో కలసి అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు ఇసుక రీచ్ వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులతో కలసి ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వలన ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో తయారుచేయబడే చట్టాలు ప్రజలకు మేలు చేసేవిగా ఉండాలే కానీ ఇంకొస్త ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉండకూడదు. ఇది ప్రజాస్వామ్యం యొక్క మౌలిక సూత్రం. గతంలో ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉండే ప్రకృతి సహజ వనరు అయిన ఇసుక ఇప్పుడు అందని ద్రాక్ష పండులా తయారైన విషయం మనకందరికీ తెలిసినదే. స్థానికంగా ప్రజలకు అందుబాటులో లేని ఇసుక సరిహద్దులు దాటి పోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. దీని వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. అంతేకాకుండా వాల్టా చట్టం(వాటర్ ల్యాండ్ అండ్ ట్రీ ) అనుసరించి నదీగర్భంలో యంత్రాల సాయంతో ఇసుక తవ్వకాలు నిషేధించడం జరిగింది. అయినప్పటికీ యంత్రాల సహాయంతో ఇసుక తవ్వకాలు జరుపుతూ నిబంధనలను యథేచ్చగా అతిక్రమిస్తూ ఉన్నారు అన్నారు.

## కర్నూల్ జిల్లా, గోనెగండ్లలో యునాని వైద్యులకు జనసేన నాయకులు ఘనసన్మానం




కర్నూలు ( జనస్వరం ) : కర్నూల్ జిల్లా గోనెగండ్ల, ఆయుష్ శాఖ, ప్రభుత్వ యునాని వైద్యశాల, యునాని వైద్య అధికారి డాక్టర్.ఖాద్రి గారు ఆనందయ్య మందు తయారికి ఎంపిక కావడంతో ఎమ్మిగనూరు మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు, జనసేన నాయకులు రాహుల్ సాగర్, గోనెగండ్ల మండల అధ్యక్షులు మాలిక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా డాక్టర్ ఖాద్రి గారు మాట్లాడుతూ రాయలసీమ జోన్ పరిధి నుంచి గతవారం రోజుల క్రితం విజయవాడలో జరిగిన డెమోకు హాజరై మందు తయారీ గురించి తెలుసుకొని స్వతహాగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల12వ తేదీ కర్నూలులో జరుగు రాయలసీమ జిల్లాల నుంచి డెమోలో పాల్గొనే కడప, కర్నూలు, అనంతపురం, జిల్లాలకు చెందిన ఆయుర్వేద/ యునాని వైద్యులకు డాక్టర్ ఖాద్రి గారు డెమో ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని మూలికలు దొరికినా, కొన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాతలు ముందుకు వచ్చి కొన్ని వస్తు సామగ్రిలు అందిస్తే ప్రజలకు ఆనందయ్య మందు తయారు చేసి ఉచితంగా అందిస్తామని తెలిపారు. కరోనా బాధితులకు ఉపశమనం కలిగించే ఆనందయ్య మందు గోనెగండ్లలో తయారు చేయడం గ్రామ ప్రజల అదృష్టం అన్నారు. మందుల తయారి సామాగ్రి అందించే దాతలు ముందుకు రావాలని కోరారు.

## విశాఖలో దివ్యాంగుల ఆశ్రమాన్ని ప్రభుత్వం కూల్చడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బాపట్ల దివ్యాంగ జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : విశాఖపట్టణం మానసిక దివ్యాంగుల రోడ్డున పడ్డ వేసిన వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీసిన బాపట్ల దివ్యాంగ జనసేన నాయకులు గోగన ఆదిశేషు గారు. బాపట్లలోనే జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఐదో తారీఖు శనివారం నాడు విశాఖపట్నంలోనే మానసిక దివ్యాంగుల పాఠశాలను కూల్చివేసిన రాష్ట్ర ప్రభుత్వం. దివ్యాంగులకు ఏ విధమైన సహాయం చేయలేక పోయినా కూడా గత ప్రభుత్వాలు కట్టించిన దివ్యాంగుల వసతిగృహాన్ని కూల్చి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి గారికి దివ్యాంగుల మీద ఎంత మంచి అభిప్రాయం ఉందో రాష్ట్రంలో ఉన్న అన్నా ఒక్క దివ్యాంగులు అందరూ తెలుసుకోవాలి. వైసీపీ ప్రభుత్వం వికలాంగులను చిన్న చూపు చూడటం దౌర్భాగ్యం అని అన్నారు. వెంటనే 10 కోట్ల రూపాయలతో దివ్యాంగుల వసతిగృహాన్ని పడవేసిన దగ్గరే ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరుపున జనసైనికుడు గోగన ఆదిశేషు కోరారు. జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది.

## కాంట్రాక్టు ఉద్యోగుల పెండింగ్ జీతాలు చెల్లించాలి : ఎమ్మిగనూర్ జనసేన ఇంచార్జ్ రేఖగౌడ్



కర్నూలు ( జనస్వరం ) : ఎమ్మిగనూరు మాచాని గంగప్ప ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఆగష్టు నెలలో ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు మరియు అవుట్ సోర్సింగ్ విభాగంలో కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా నేటికి 10 నెలలుగా వారు విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వం నుంచి కనీసం వారికి ఒకనెల జీతం కూడా అందకపోవడంలో అంతర్యం ఏంటన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయని వైద్య వృత్తిలో పనిచేస్తున్న వారి జీతాలు పెండింగులో పెట్టడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న దాదాపు 300 మంది ఉద్యోగుల జీతాలు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం దారుణమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సేవలు వినియోగించుకున్న తర్వాత వారి జీతాలు చెల్లించడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల పెండింగ్ జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించేవిధంగా కృషిచేయాలని జనసేనపార్టీ ఆధ్వర్యంలో సూపరెండెంట్ మరియు ఆసుపత్రి ఇంఛార్జీల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కరోనా సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని 10 నెలలుగా జీతాలు చెల్లించకున్న వారి విధులు బాధ్యతతో నిర్వహించిన స్టాఫ్ నర్సులకు 10 నెలల పెండింగ్ జీతాలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మర్రిపాడు మండల జనసేనపార్టీ ఆధ్వర్యంలో 100 మందికి అన్నదానం



నెల్లూరు ( జనస్వరం ) : కువైట్ ఎన్నారై జనసేన రాజంపేట నియోజకవర్గానికి చెందిన యర్రంశెట్టిహరి బాబురాయల్ గారు జన్మదిన సందర్భంగా కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న ఆకలితో ఉన్న 100 పేదలకు మరియు లారీ వాహన దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. యర్రంశెట్టిహరి బాబు గారు విదేశాలలో ఉంటూ ఇక్కడ జనసేన పార్టీకి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు. ప్రజలకు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరూ తప్పకుండా మాస్క్ ధరించాలని, తప్పనిసరిగా శానిటైజర్ వాడుతుండాలని కోరారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్



కర్నూలు ( జనస్వరం ) : ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి రేఖా గౌడ్ గారి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నందు భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ పనులు లేక అందుబాటులో ఇసుక లేక చతికల పడిన భవన నిర్మాణ కార్మిక రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50 ఏళ్లు దాటిన ప్రతి ఒక భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుని చిక్కి పోతున్న కార్మికులకు అండగా నిలవాలని ఉపాధి భరోసాని కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్, షబ్బీర్, రమేష్ రషీద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పించ ప్రాజెక్టును సందర్శించిన జనసేన నాయకులు, ప్రజలను అప్రమత్తం చేసిన నాయకులు



కడప ( జనస్వరం ) : రాజంపేటలో ఉన్న పింఛ నదిలోకి భారీగా వరద ప్రవాహం చేరుకోవడంతో నిండుకుండలా మారిన పింఛప్రాజెక్టు. గత కొద్ది నెలల ముందు పింఛా ప్రాజెక్టు తెగిన విషయం తెలిసినదే. అయితే పింఛ ప్రాజెక్టుకు నీటిని నింపడానికి రింగ్ బండ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే సామర్థ్యానికి మించి వరదనీరు ప్రాజెక్టులోకి రావడంతో గేట్లను ఎత్తవలసి వస్తున్నదని తహసీల్దార్ భాస్కర్ గారు తెలిపిన ప్రకారం... జనసేననాయకులుఆప్రాంతాన్నిపరిశీలించారు. పింఛ ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాల్లోని నివాసిత ప్రాంతాల్లోని ప్రజలు గతాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని, జనసేనపార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రభుత్వం కూడా ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు ముందుగా అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి వెళ్ళేటుగా సహాయ కార్యక్రమాలు చేయాలని కోరారు. రైతులు, గ్రామస్తులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కోసం మన్యం ఆదివాసుల గ్రామ ప్రజలు ఇక్కట్లు



విశాఖపట్నం ( జనస్వరం ) : మన్యం ప్రాంతంలో తాగునీటికి తీవ్రకొరత ఏర్పడింది. ఆదివాసి గ్రామాల్లో నేటికి చెలమ నీరు గతిగా వుంది. సీతంపేట మండలం కె.వీరఘట్టం గ్రామా పంచాయితీకి తాగునీటి పథకాలు మూలనపడ్డాయి. వేసవికి ముందే తాగునీటి కొరత తలెత్తింది. ఆదివాసి గ్రామాలల్లో తాగునీటి సమస్య మరింత జఠిలంగా వుంది. సమగ్ర గిరిజనాభివృద్ది సంస్థల ద్వారా కోట్ల నిధులు ఖర్చుపెట్టిన వైనం కాస్తా నిరుపయోగంగానే మారింది. ఏటికేడాది తాగునీటి సమస్యలు జఠిలంగా మారుతున్న పట్టించుకుంటున్న పరిస్థితి కన్పించడం లేదు. ఏటా కోట్లు ఖర్చు పెడుతున్నా గిరిజనానికి రక్షిత మంచి నీరు దక్కటం లేదు. వేసవిలో మంచి నీటికి చెలమ నీరేదిక్కు. ఆదివాసి గ్రామాలు మంచినీటి తీవ్రతతో కటకటలాడుతున్నారు. గ్రామంలో ఉన్న బోర్లు, వాటర్ ట్యాంకులు మంచినీటి పథకాలు మూలన పడ్డాయి. కె.వీరఘట్టం గ్రామంలో సుమారు ఐదువందల కుటుంబాలు నివసిస్తున్నారు. మంచినీటి కోసం రెండు కిలోమీటర్లు సమీపంలోని పంట పొలాల్లో ఉన్న చెలమనీరు తాగాల్సిన దుస్థితి దాపురించింది. చెలమలు కుంటల్లోని నీటినే తాగాల్సి వచ్చి అనారోగ్యం పాలవుతున్నారని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణినివినిపించాలనుకుంటున్నారా? మీనియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl